# హైలా హచ్చీస్ జోక్స్

(పంచ్ జోక్స్)



# పైలా పచ్చీస్ జోక్స్

## (పంచ్ జోక్స్...)



రచన : **శైలి**

**వెల : రూ. 50.00**

# పైలా పచ్చీస్ జోక్స్



– దేవుడు ప్రతక్షమైతే ?

దేవుడా ....ముఖ్యమంత్రిని ఏమడిగినా 'వై' అనకుండా 'ఎస్' అనాలని వరం ఇవ్వు స్వామి.

❁❁❁❁❁❁

– రైటర్‌ని మించిన పబ్లిషర్ ?

ప్రశ్నార్థక(?) చిహ్నంతో రైటర్ ఉత్తరం రాస్తే, ఆశ్చర్యార్థక (!) చిహ్నంతో తిరిగి జవాబిచ్చేవాడు.

❁❁❁❁❁❁

– అమ్మలక్కలు అవాక్కయ్యేది ఎప్పుడు?

శోభనం రోజు గదిలోంచి బయటకొస్తున్న అమ్మాయిని 'తొలిరోజు అనుభవాలేమిటి?' అని ప్రశ్నిస్తే 'పెళ్ళికి ముందు ఓ సారి ఇలేగే చెప్తే బాగా తిట్టారు నేను చెప్పను బాబూ' అంటూ పరిగెత్తినప్పుడు.

❁❁❁❁❁❁

– రాజకీయం అంటే?

అధికారంలో ఉన్నప్పుడు సొంత సమస్యలు పరిష్కరించుకోవడం, ప్రతిపక్షంలోకి వెళ్లగానే ప్రజా సమస్యలు పరిష్కరించాలని గొడవ చెయ్యడం.

❁❁❁❁❁❁

– తినడానికి తిండిలేకపోయినా లక్షలమీద వ్యాపారం చేసేదెవరు?

లాటరీ టిక్కెట్లు అమ్మేవాడు.

❁❁❁❁❁❁

– గడుసు ఇల్లాలు ?

– 'మెదడు పనిచేయకుండా ఒక మనిషి ఎంతకాలం బతుకుతాడు?' అని కొడుకంటే, 'మీ నాన్న వయసెంతో అడుగు' అనేది.

– అతి పిసినారి?

ఊరెళ్తూ ఇంట్లో ఉన్న గడియారంలో బ్యాటరీకూడా తీసేసేవాడు.

❁❁❁❁❁❁

– తెలివి మీరిన భక్తుడంటే ?

గుడికి వెళ్ళి తనకు దీర్ఘాయుష్షు ప్రసాదించు స్వామి' అని కాకుండా 'నిండు నూరేళ్ళు నిన్ను కొలిచే భాగ్యం ప్రసాదించు స్వామి' అని కోరుకునేవాడు.

❁❁❁❁❁❁

– కార్పొరేట్ కాలేజీ ప్రకటన ?

నేడు మీరు మాకు కట్టేవి కేవలం రూపాయలు రేపు మీ అబ్బాయి సంపాదించేది డాలర్లు.

❁❁❁❁❁❁

– కాయిన్ ఫోన్ బాక్సు ?

ధనాన్ని, కాలాన్ని మితంగా వాడుకోమని సూక్ష్మంలో మోక్షం పొందమని తెలియ చెప్పటం.

❁❁❁❁❁❁

– అతిగా ఆలోచించే ఉద్యోగి....కామెంట్ ?

'జోడు పదవులు కల్గి ఉండటం వివాదాస్పదం' అనే వార్త చదివి, ఉద్యోగిగా, భర్తగా, తండ్రిగా మూడు పదువులు కల్గి ఉన్న తనకూ ఇబ్బందులు తప్పని బాధపడేవాడు.

❁❁❁❁❁❁

– భార్య భర్తనెందుకు సాధిస్తుంది ?

పెళ్ళయ్యాక వేరే ఏమి సాధించడానికి అవకాశం లేక.

❀❀❀❀❀❀

– సుబ్బమ్మ : ఎడిసన్ బల్బ్ కనిపెట్టకపోయుంటే చాలా కష్టమైపోయేది వదినా...

అలివేలు : ఎందుకంటావు ?

సుబ్బమ్మ : ఆయనే గనుక బల్బ్ కనిపెట్టకపోయుంటే మనం టీ.విని కొవ్వొత్తి పెట్టుకొని చూడాల్సి వచ్చేది.

❀❀❀❀❀❀

– రామారావు : ఇల్లు ఇంత చక్కగా సర్దినందుకు మీ ఆవిడను అభినందించాలి. ఏదీ ఒక్కసారి పిలుపు...

అప్పారావు : అంత సీన్ లేదు...ఇల్లు సర్దింది నేనే !

రామారావు : అయితే నీచేత ఇంత చక్కగా సర్దించినందుకు ఆమెను తప్పనిసరిగా అభినందించాలి!

❀❀❀❀❀❀

– టీచర్ : ఒక లీటర్ పాలకు, ఒక లీటర్ నీళ్ళు కలిపితే ఎన్ని లీటర్లవుతుంది ?

విద్యార్థి : లీటర్ల సంగతి తెలియదు గాని గొడవ మాత్రం అవుతుంది !

❀❀❀❀❀❀

– రాము : కుక్క ఉన్నది జాగ్రత్త  అని బోర్డు పెట్టానురా

రాజు : అప్పటి నుంచి మీ ఇంటికి ఎవరూ రావట్లేదనుకుంటా ?

రాము : అదేం లేదు కుక్క నిజంగానే ఉందా అని తెలుసుకోవడానికి చాలా మంది వచ్చి వెళుతున్నారు.

❀❀❀❀❀❀

– జడ్జి : పోలీసులు నిన్ను ఎందుకు అరెస్ట్ చేశారు ?

దొంగ : తుమ్మినందుకు సార్ !

జడ్జి : నిజమా ?

దొంగ : అవును. నేను ఒక ఇంట్లో దొంగతనం చేస్తున్న సమయంలో తుమ్ములొచ్చాయి. ఆ శబ్దానికి ఇంట్లో అందరూ లేచారు. నన్ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Paila+Pachchees+Jokes**

* * *